వ్యాసరచన పోటీలు

భైంసా, జనవరి, 19: ఈ నెల 20న 'బాల్య వివాహం.. బతుకు అంధకారం' అనే అంశంపై వ్యాసరచన, ఉపన్యాస పోటీలు నిర్వహిస్తున్నట్లు హైదరాబాద్ చిమ్మపూడి ఫౌండేషన్ భైంసా డివిజన్ కన్వీనర్ జాదవ్ పుండలిక్‌రావు పాటిల్ తెలిపారు. ఈపోటీలకు ఇంటర్మీడియట్ చదువుతున్న బాల, బాలికలు అర్హులని ఆయన తెలిపారు. ఆసక్తి గల వారు మధ్యాహ్నం 3 గంటలకు గోకుల్ నగర్‌లోని గురుకృపా ఒకేషనల్ కళాశాలకు రావాలని ఆయన తెలిపారు.

ఆర్ఎంపీల అభివృద్ధికి కృషి

భైంసా, జనవరి, 19: ఆర్ఎంపీల అభివృద్ధికి తన వంతు కృషి చేస్తానని బీఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు, మాజీ ఎమ్మెల్యే విఠల్ రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని దేగాం గ్రామంలో తన నివాసంలో ఆర్ఎంపీ వైద్యుల క్యాలెండర్‌ను ఆవిష్కరించారు. ఇందులో ఆర్ఎంపీల డివిజన్ అధ్యక్షుడు ఆశమోల్ల మోహన్, ప్రధాన కార్యదర్శి సాగర్, దుర్గాప్రసాద్, ప్రవీణ్, ఆర్ఎంపీలు తదితరులు ఉన్నారు.

నమస్తే తెలంగాణ CLASSIFIED

WANTED

jobs Apply Now!

★త్రివేణి హోంకేర్ హైదరాబాద్ నందు వృద్ధులను, పేషెంట్స్‌ను చూసుకొనుటకు వర్కర్స్, నర్సులు కావలెను. ఉచిత వసతి, భోజనం, జీతం: 18K. Ph: 9160900024/9640400073.
NT-319415-All

EDUCATION

★Admissions: రెగ్యులర్ & డిస్టెన్స్; డిగ్రీ, PG, B.Tech, M.Tech, D-Pharma, B.Pharma, B.Sc. (Agri.), B.Sc. (Nursing), B.Ed, B.Ped, MBA, MCA. Eligible for all Jobs. Ph: 8866977112, 339.
NT-319803-All

గమనిక

క్లాసిఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించుకోవలసిందిగా పాఠకులకు సూచించడమైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లెయిములతో నమస్తే తెలంగాణ పత్రికకు ఏ విధమైన సంబంధము లేదు. బ్యాంక్ అకౌంట్ల ద్వారా డబ్బులు ట్రాన్స్‌ఫర్ / డిపాజిట్ చేయవద్దు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

Classified Ads
మీకు కావలసిన సమాచారం కొరకు సులభమైన మార్గం.. మన
నమస్తే తెలంగాణ
క్లాసిఫైడ్స్‌లో ప్రకటన ఇవ్వడం
4 లైన్ల ప్రకటన కేవలం 200/- మాత్రమే
ప్రతి ఎక్స్‌ట్రా లైన్‌కి 50/- మాత్రమే
3+1 స్కీం కలదు
ప్రకటనల విభాగం...
GST 5% వర్తించును
మంచిర్యాల: 91827 77676, ఆసిఫాబాద్: 91827 77679
నిర్మల్: 91827 77671, 91827 77677

ఎస్ఎంసీ ఎన్నికల నగారా

- నేడు షెడ్యూల్ విడుదల
- స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ ఎన్నికలకు ఉత్తర్వులు జారీ
- ఈనెల 29న ఎన్నికల నిర్వహణ


ప్రభుత్వం జారీ చేసిన ఎస్ఎంసీ ఎన్నికల ఉత్తర్వుల కాపీ

సారంగాపూర్ : ధని ఉన్నత పాఠశాల

సారంగాపూర్, జనవరి 19 : ప్రభుత్వ పాఠశాలల్లో ఎన్నికల కోలాహలం నెలకొంది. పాఠశాలల్లో అభివృద్ధి, ఇతరత్రా కార్యక్రమాలపై నిర్ణయాలు తీసుకునే ఎస్ఎంసీ(స్కూల్ మేనేజ్‌మెంట్ కమిటీ) ఎన్నికలకు ప్రభుత్వం గురువారం ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో పాఠశాలల స్థాయిలో ఎస్ఎంసీ చైర్మన్, వైస్ చైర్మన్‌లను 1-8వ తరగతి వరకు చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులను సభ్యులుగా చేతులెత్తి ఎన్నుకునే విధానం చేపట్టనున్నారు. చివరిగా 2019 నవంబర్‌లో ఎస్ఎంసీ చైర్మన్ ఎన్నికలను అప్పటి కేసీఆర్ ప్రభుత్వం నిర్వహించింది. అయితే కరోనా కారణంగా ఎస్ఎంసీ చైర్మన్ పదవీ కాలం గడువును పొడిగిస్తూ వచ్చింది. ఈ క్రమంలో కొత్తగా ఎన్నికైన కాంగ్రెస్ ప్రభుత్వం మరోసారి ఎన్నికలు నిర్వహించేందుకు చర్యలు చేపడుతున్నది. సారంగాపూర్ మండలంలో 63 ప్రభుత్వ పాఠశాలు ఉండగా, ఇందులో ప్రాథమిక పాఠశాలు 45, ప్రాథమికోన్నత పాఠశాలు 05, ఉన్నత పాఠశాలలు 10, కస్తూర్బా గాంధీ విద్యాలయం 01, గిరిజన ఆశ్రమ పాఠశాల 01, బాలికల గురుకులం 01 చొప్పున ఉన్నాయి.

● ఎన్నిక ఇలా..

ప్రాథమిక పాఠశాలల్లో ఒకటో తరగతి నుంచి ఐదో తరగతి వరకు ప్రతి తరగతికి ముగ్గురు చొప్పున ఎన్నుకోవడం జరగుతుంది. ప్రాథమికోన్నత పాఠశాల్లో ఒకటో తరగతి నుంచి ఏడో తరగతి వరకు ప్రతి తరగతి నుంచి ముగ్గురు చొప్పున, ఉన్నత పాఠశాలల్లో ఆరో తరగతి నుంచి ఎనిమిదో తరగతి వరకు ప్రతి తరగతికి ముగ్గురు చొప్పున విద్యార్థుల తల్లిదండ్రులు లేదా సంరక్షకులు ఎన్నుకోబడతారు. ప్రతి కమిటీలో చైర్మన్, వైస్ చైర్మన్, మెంబర్ కన్వీనర్ (అఫిషియో మెంబర్), ఎలక్టెడ్ మెంబర్స్, ఎక్స్ అఫిషియో మెంబర్స్ ఉంటారు. కమిటీ కాలవ్యవధి రెండు సంవత్సరాలు ఉంటుంది.

● నేడు షెడ్యూల్ విడుదల..

మండల వ్యాప్తంగా ప్రభుత్వ పాఠశాలల్లో ఈనెల 29న ఎస్ఎంసీ ఎన్నికలు నిర్వహించనున్నారు. ఇందుకు సంబంధించిన ప్రక్రియ శనివారం ఎన్నికల షెడ్యూల్ విడుదల కానుంది. మొదట పాఠశాల పరిధిలో చదువుతున్న విద్యార్థుల తల్లిదండ్రులు ఎన్నికల్లో పాల్గొనే విధంగా హెచ్ఎం శనివారం ఉదయం నోటీసు జారీ చేయాల్సి ఉంటుంది. అదేరోజు మధ్యాహ్నం విద్యార్థుల తల్లిదండ్రుల పేర్లను పాఠశాల ఆవరణలో ప్రదర్శించాలి. 22, 23న ఎన్నికల్లో పాల్గొనే తల్లిదండ్రుల జాబితాపై అభ్యంతరాల స్వీకరణ, 24న పోటీలో ఉన్నవారి తుది జాబితాను ప్రదర్శిస్తారు. 29న ఎన్నికలను ఉదయం 7 గంటల నుంచి ఒంటిగంట వరకు చేతులు ఎత్తే విధానంలో ఎన్నుకోవాల్సి ఉంటుంది. అనంతరం మధ్యాహ్నం 2 గంటల నుంచి 4 గంటల మధ్య చైర్మన్, వైస్ చైర్మన్లను ఎన్నుకుంటారు. ఈ ఎన్నికలను ప్రధానోపాధ్యాల ఆధ్వర్యంలో నిర్వహిస్తారు. ఎన్నికలకు 50 శాతం తల్లిదండ్రులు లేదా సంరక్షకులు హాజరై కోరం ఉండేలా చూసుకోవాలి. అనంతరం కొత్తగా ఏర్పడిన కమిటీతో మొదటి సమావేశం నిర్వహించి, పాఠశాలలోని విషయాలు చర్చిస్తారు.

ప్రభుత్వ ఆదేశాల మేరకు షెడ్యూల్

ప్రస్తుతం ఉన్న ఎస్ఎంసీల గడువు ముగియడంతో నూతన కమిటీలను ఎన్నుకోవడానికి ప్రభుత్వం గురువారం ఆదేశాలు ఇచ్చింది. ఈ మేరకు ఎన్నికల ప్రక్రియ ఈనెల 20న ప్రారంభిస్తారు. అన్ని పాఠశాలల ప్రధానోపాధ్యాయులు ఈ ప్రక్రియ అమలు చేస్తారు.

- మధూసుదన్, ఎంఈవో, సారంగాపూర్

ఓటరుగా నమోదు చేసుకోవాలి

- తహసీల్దార్ డీ.సరిత
- కుంటాలలో 2 కే రన్

దిలావర్‌పూర్‌లో ఓటు నమోదుపై అవగాహన కల్పిస్తున్న తహసీల్దార్ డి.సరిత

దిలావర్‌పూర్ జనవరి 19: అర్హులైన ప్రతి ఒక్కరూ ఓటును కలిగి ఉండాలని తహసీల్దార్ డి.సరిత అన్నారు. శుక్రవారం మండలకేంద్రమైన దిలావర్‌పూర్‌లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమంపై అవగాహన కల్పించారు. అనంతరం ఆమె మాట్లాడుతూ.. కేంద్రం రాష్ట్ర ఎన్నికల సంఘం ఆదేశాల మేరకు ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమం చేపట్టిందని అర్హులైన వయోజనులు వినియోగించుకోవాలని తెలిపారు. శని,ఆది రెండు రోజుల పాటు అన్ని గ్రామాల్లో ప్రత్యేక ఓటరు నమోదు కేంద్రాలను ఏర్పాటు చేస్తున్నామన్నారు. గ్రామాల్లో బుత్ లెవల్ అధికారులు ఉదయం నుంచి సాయంత్రం 5 గంటల వరకు అందుబాటులో ఉంటారని కోరారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ విరేశ్‌కుమార్,ఎంపీడీవో మోహన్, ఎంపీవో అజీజ్‌ఖాన్,ఆర్ఐ సంతోష్‌కుమార్,అంగన్‌వాడీ సూపర్‌వైజర్ ప్రసున్న కూమరి, పంచాయతీ ఈవో చంద్రశేఖర్, అంగన్‌వాడీ టీచర్లు ఉన్నారు.

● ఓటు విలువ తెలుసుకోవాలి

కుంటాల, జనవరి, 19 : ఆయా గ్రామాల్లో వారం రోజులుగా జరుగుతున్న స్వీప్ కార్యక్రమంలో భాగంగా శుక్రవారం మండల కేంద్రంలో ఆదర్శ పాఠశాల నుంచి బస్టాండ్ వరకు అధికారులు 2 కే రన్ నిర్వహించారు. జనవరి 22 వరకు జరిగే ఓటరు నమోదు కార్యక్రమాన్ని ప్రజలు సద్వినియోగం చేసుకోవాలని తహసీల్దార్ ఎజాజ్ అహ్మద్ సూచించారు.అనంతరం అందరూ ఓటరు ప్రతిజ్ఞ చేశారు. కార్యక్రమంలో సర్పంచ్ సమతా వెంకటేశ్, ఎంపీపీ అప్క గజ్జారాం, వైస్ఎంపీపీ పసుల మౌనిక- నవీన్, ప్రత్యేక అధికారి మసన్‌రావు, ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, ఎస్ఐ హన్మండ్లు, ఎంఈవో ముత్యం, ఏవో సోమలింగారెడ్డి, ఆదర్శ ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ప్రసాద్, డీటీ నరేశ్ గౌడ్, విద్యార్థులు, గ్రామస్తులు పాల్గొన్నారు.

● దస్తురాబాద్ మండలంలో..

దస్తురాబాద్,జనవరి 19 : జనవరి 1 వ తేదీలోపు 18 ఏండ్లు నిండిన యువత ఓటరుగా నమోదు చేసుకోవాలని తహసీల్దార్ ఎండీ జాకీర్ సూచించారు. మండల కేంద్రంలోని తహసీల్దార్ కార్యాలయంలో శుక్రవారం బీల్వోలకు ఓటరు నమోదుకు సంబంధించిన కర పత్రాలను ఆయన అందజేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎన్నికల సంఘం, కలెక్టర్ ఆదేశాల మేరకు (శని,ఆది వారాల్లో పోలింగ్ కేంద్రాల్లో ప్రత్యేక ఓటరు నమోదు కార్యక్రమాన్ని నిర్వహిస్తున్నట్లు తెలిపారు. కర పత్రాలను ప్రజలకు పంపిణీ చేయాలని సూచించారు. ఈ కార్యక్రమంలో ఆర్ఐ గంగన్న, జూనియర్ అసిస్టెంట్లు, బీల్వోలు, సిబ్బంది, తదితరులు పాల్గొన్నారు.

● భైంసాలో..

భైంసా, జనవరి, 19 : 18 సంవత్సరాలు నిండిన ప్రతి ఒక్కరూ ఓటరుగా నమోదు చేసుకోవాలని ఆర్డీవో కోమల్ రెడ్డి అన్నారు. శుక్రవారం పట్టణంలో ఓటు హక్కు నమోదుపై అవగాహన ర్యాలీ, మానవహారం నిర్వహించి మాట్లాడారు. 20, 21 తేదీల్లో కొత్త ఓటరు నమోదు, మార్పుల చేర్పుల కోసం స్పెషల్ డే కార్యక్రమం నిర్వహిస్తామని తెలిపారు. ఇందులో మున్సిపల్ కమిషనర్ వెంకటేశ్వర్లు, మున్సిపల్ సిబ్బంది పాల్గొన్నారు.

అంధుల ఆరాధ్యదైవం లూయీ బ్రెయిలీ

లూయీ బ్రెయిలీ జయంతి వేడుకల్లో పాల్గొన్న అదనపు కలెక్టర్, అధికారులు, దివ్యాంగులు

నిర్మల్ చైన్‌గేట్, జనవరి,19 : అంధుల ఆరాధ్య దైవం లూయీ బ్రెయిలీ అని జిల్లా అదనపు కలెక్టర్ ఫైజాన్ అహ్మద్, జిల్లా సంక్షేమ శాఖ అధికారి ఎర్రపత్తి రమేశ్ అన్నారు. నిర్మల్ పట్టణంలోని టీఎన్జీవో భవన్‌లో శుక్రవారం లూయీ బ్రెయిలీ 215వ జయంతి వేడుకలు మహిళా, శిశు, దివ్యాంగుల, వయోవృద్ధుల సంక్షేమ శాఖ ఆధ్వర్యంలో జరిగాయి. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ అంధుల కోసం లిపిని కనుగొని అంధులకు ఆదర్శంగా నిలిచారన్నారు. బ్రెయిలీ లిపి ద్వారా ఎంతో మంది అంధులు ఆదర్శవంతంగా తీర్చిదిద్దబడ్డారని చెప్పారు. ప్రభుత్వం నుంచి వచ్చే అన్ని సంక్షేమ పథకాలు అందేలా చూస్తానన్నారు. అంతకుముందు బ్రెయిలీ చిత్రపటానికి పూలమాల వేసి, కేకు కట్ చేశారు. ఈ కార్యక్రమంలో దివ్యాంగుల సంఘం నాయకులు సట్టి సాయన్న, వివిధ సంఘాల నాయకులు, అంధులు మహేశ్, సుకుమార్, రవిందర్, శేఖర్, జిల్లా సంక్షేమ కార్యాలయ సిబ్బంది స్వాతి, మధుసూదన్‌రెడ్డి, సగ్గం రాజు, ఫయాజ్, తదితరులు ఉన్నారు.

భార్య ఆత్మహత్య కేసులో ఇద్దరికి ఏడేండ్ల జైలు

నిర్మల్ అర్బన్, జనవరి 19 : అదనపు కట్నం కోసం వేధించిన భర్తతో పాటు బావకు ఏడేండ్ల జైలు శిక్షను విధిస్తూ తీర్పును వెల్లడించినట్లు లైజన్ అధికారి ఎస్సై సక్రియా నాయక్ తెలిపారు. వివరాల్లోకి వెళ్తే.. లక్ష్మణ చాంద మండలం రాచాపూర్ గ్రామానికి చెందిన కుంట్ల పరమేశ్వర్ శాంతినగర్ కాలనీకి చెందిన ఇర్ర కావ్య అలియాస్ కుంట్ల కావ్య వీరిద్దరూ డిగ్రీ చదువుకునే సమయంలో ప్రేమలో పడ్డారు. మూడు సంవత్సరాలు ప్రేమించుకున్న వీరు 1-11-2019న నిజామాబాద్ జిల్లాలోని మధురానగర్‌లోని కోదండ రామాలయంలో ప్రేమ పెళ్లి చేసుకున్నారు. రెండు మూడు నెలలు వీరి కాపురం సాఫీగా సాగింది. తర్వాత భర్త పరమేశ్వర్, బావ అయిన ఉమామహేశ్వర్ మృతురాలు కావ్యను ఐదు లక్షలు అదనపు కట్నం తీసుకురావాలని శారీరకంగా, మానసికంగా వేధించారు. ఈ విషయాన్ని కావ్య తన బావ రంజిత్ రెడ్డికి ఫోన్‌లో తెలిపింది. అయిననూ వీరిద్దరూ వేధించడంతో మార్చి 6, 2020 న ఇంట్లో దూలానికి ఉరేసుకుని ఆత్మహత్య చేసుకుంది.మృతురాలి తల్లి ఎర్ర మం జులారెడ్డి లక్ష్మణచాంద పోలీస్‌స్టేషన్‌లో ఫిర్యాదు చేయగా అప్పటి ఎస్సై యూనస్ అహ్మద్ అలీ కేసు నమోదు చేసి డీఎస్పీ ఉపేందర్‌రెడ్డికి అప్పగించగా డీఎస్పీ పరిశోధన అనంతరం పీపీ కల్వకుంట్ల వినోద్‌రావు 18 మంది సాక్షులను కోర్టులో ప్రవేశపెట్టగా నేరం రుజువు కావడంతో జిల్లా ప్రధాన న్యాయమూర్తి కర్ణ కుమార్ నిందితులు కుంట్లపరమేశ్వర్, కుంట్ల ఉమా మహేశ్వర్‌లకు 7 సంవత్సరాల కఠిన కారాగార శిక్ష రూ.3వేల జరిమానాను విధిస్తూ తీర్పును వెల్లడించారు.

వాడీవేడిగా సర్వసభ్యసమావేశం

లోకేశ్వరం, జనవరి, 19: మండలంలో ఎంపీపీ నారాయణ రెడ్డి అధ్యక్షతన జరిగిన సర్వసభ్య సమావేశంలో ఎమ్మెల్యే పవార్ రామారావు పటేల్ ముఖ్యఅతిథిగా పాల్గొన్నారు. మండలంలోని ఆయా గ్రామాల పాఠశాలలో ఉపాధ్యాయుల కొరత వల్ల విద్యార్థులు ఇబ్బందులను ఎదుర్కొంటున్నారని, ఇరిగేషన్ వ్యవస్థ అందుబాటులో ఉండక ప్రజలు తీవ్ర అవస్థలు పడుతున్నారని ఎమ్మెల్యే దృష్టికి తీసుకెళ్లారు. స్పందించిన ఆయన విద్య, వైద్యం, ఇరిగేషన్ విద్యుత్ తదితర శాఖల అధికారులు అందుబాటులో ఉండి ప్రజలకు సేవలందించాలని సూచించారు.లోకేశ్వరం ప్రాథమిక ఆసుపత్రి డాక్టర్స్ మాట్లాడుతూ ఓపీ సర్వీస్ అందుబాటులో ఉంటుందని డాక్టర్లు అందుబాటులో ఉండి మెరుగైన చికిత్స అందిస్తారని లోకేశ్వరం ఆసుపత్రి సిబ్బంది తెలియజేశారు. అలాగే పలువురు సభ్యులు సమస్యలను సభలో నివేదించారు. సమస్యలను పరిష్కరించాలని ఎమ్మెల్యే అధికారులను ఆదేశించారు. కార్యక్రమంలో ఎంఆర్‌వో మోతిరాం, ఎంపీడీవో సల్మాన్ రాజ్, ఇన్‌చార్జి ఎంపీపీ నారాయణరెడ్డి, సింగిల్ విండో చైర్మన్ రత్నాకర్‌రావు, సర్పంచ్‌ల సంఘం అధ్యక్షుడు భుజంగ్‌రావు, సర్పంచ్‌లు, ఎంపీటీసీలు, వివిధ శాఖల అధికారులు పాల్గొన్నారు.

PANCHSHEEL INSTITUTE OF EDUCATION
Gajulpet, Street PO:Nirmal - 504106, Dist.Nirmal TS
D.El.Ed MANAGEMENT SEATS ARE AVAILABLE ENGLISH MEDIUM
Seats available under Management quota in DEI.Ed course for the Academic year 2023-2024 Seats will be filled as per DEE CET- 2023
Contact: 9948808786
Sd/- Correspondent

PUBLIC NOTICE
All the general public hereby informed that **Smt.SHAHANAWAZ BEGUM W/o. MOHAMMAD MOULANA, Occ:Housewife, R/o.H.No.29-57 Mogalpura Khanapur (Post & Mandal) Nirmal, Dist. Nirmal, Telangana State** intended to deposit his title deeds of the over the property of the open plot No's 81 & 82 in Sy.No.s 253/2/3/1 & 255/1^B/3, total admeasuring area 60'x45'=2700.00 Sq feet =300.00 Sq.yards =250.83 Sq.meters situated at Sathanpally Village. Mandal, Khanapur Dist. Nirmal, which is bounded by **East:**30' wide road, **West:** Plot No.83, **North:** 30' wide road, **South:** Plot No.s 67 & 68 At present **SMT.SHAHANAWAZ BEGUM W/o. MOHAMMAD MOULANA** is intended to create **EQUITABLE MORTGAGE** in favour of M/s.Shriram Finance Ltd., Branch: Nirmal for the purpose of small & Medium Enterprises loan.
As such if any person or persons have any interest or any other right or title over the said property can furnish their objections if any, for the said creation of mortgage, and if they have any claims with regard to title and have any documents related to the said property also can file and furnish the same at my office within a Week day time from the publication of this notice. If any objections pertains to the said property raised after the said stipulated time. shall not be entertained and considered.
Hence this notice.
Sd/- J.KRISHNA MOHAN RAO, Advocate
H.No.1-3-458, Road No.2, South Nirmal
Nirmal 504108, Cell: 9959298938

PUBLIC NOTICE
All the general public hereby informed that **MALEKA W/o. SAYYED KHAZA AZAND ALI, Occ: Household , R/o. H.No.5-12-96/3, Gajulpet Nirmal, Dist. Nirmal** intended to deposit his title deeds of the over the property of the open plot in Sy.no. 121 & 121/^A admeasuring 5005.50 Sq.feet=556.16 Sq.yards=465 Sq.meters situated at Gajulpet Village.under limits of Municipality Nirmal Dist. Nirmal, Telangana State which is bounded by **East:** House of Khamar Uddin and Open Place of others, **West:** remaining Place of Maleka in Sy.No.121, **North:** open place in Sy.No.121 and, **South:** 30' wide road. At present **MALEKA W/o. SAYYED KHAZA AZAND ALI** is intended to create **EQUITABLE MORTGAGE** in favour of M/s.Shriram Finance Ltd., Branch: Nirmal for the purpose of small & Medium Enterprises loan.
As such if any person or persons have any interest or any other right or title over the said property can furnish their objections if any, for the said creation of mortgage, and if they have any claims with regard to title and have any documents related to the said property also can file and furnish the same at my office within a Week days time from the publication of this notice. If any objections pertains to the said property raised after the said stipulated time. shall not be entertained and considered.
Hence this notice.
Sd/- J.KRISHNA MOHAN RAO, Advocate
H.No.1-3-458, Road No.2, South Nirmal
Nirmal 504108, Cell: 9959298938

ఇసుక డంపుల పట్టివేత

ఖానాపూర్ రూరల్, జనవరి 19 : ఖానాపూర్ మండలంలోని సోమర్‌పేట్ గ్రామంలో అక్రమంగా నిల్వ ఉంచిన ఇసుక డంపులను స్వాధీనం చేసుకున్నట్లు మైన్స్ రాయల్టీ ఇన్స్‌పెక్టర్ ప్రతాప్ రావు, తహసీల్దార్ పరిమల్ బ్రౌమిక్, ఎస్ఐ లింబాద్రి తెలిపారు. ఈ సందర్భంగా సోమర్‌పేట్ గ్రామ శివారులో (సుమారు300 క్యూబిక్ మీటర్లు) వందకు పైగ ట్రాక్టర్‌ల ఇసుక డంపులను పట్టుకొని సీజ్ చేశామన్నారు. పట్టుకున్న ఇసుక డంపులను కొద్ది రోజుల్లో వేలం పాట వేయనున్నట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఆర్ రాజేశ్వర్, కార్యదర్శి హనమంతు ఉన్నారు.

ఉరేసుకొని ఒకరి ఆత్మహత్య

భైంసాటౌన్, జనవరి, 19 : మండలంలోని మహాగాం గ్రామంలో శుక్రవారం సాయంత్రం ఉరేసుకొని ఒకరు ఆత్మహత్య చేసుకున్నారు. రూరల్ ఎస్ఐ శ్రీకాంత్ తెలిపిన ప్రకారం.. చందుల పోశెట్టి (38) మహాగాం, చింతల్ బోరి రహదారి మధ్యలో చెట్టుకు ఉరేసుకొని ఆత్మహత్య చేసుకున్నాడు. గత సంతవ్సరం నుంచి భార్యతో వేరుగా ఉంటున్నాడు. ఆత్మహత్యకు కుటుంబ కలహాలే కారణమని ఎస్ఐ తెలిపారు. మృతుడికి కుమారుడు, కూతురు ఉన్నారు. మృతదేహాన్ని పోస్టుమార్టం కోసం ప్రభుత్వ ఆసుపత్రికి తరలించినట్లు తెలిపారు.

తిరుపతి సదస్సుకు హాజరైన ముజ్గి సర్పంచ్

సోన్, జనవరి 19 : ఆంధ్రప్రదేశ్‌లోని తిరుపతిలో పంచాయతీరాజ్‌శాఖ ఆధ్వర్యంలో నిర్వహించే సెమినార్‌కు నిర్మల్ మండలంలోని ముజ్గి గ్రామానికి చెందిన సర్పంచ్ పొలాస రాజమణి మల్లేశ్ హాజరయ్యారు. హెల్త్ విలేజ్ కార్యక్రమంలో భాగంగా మూడు రోజుల పాటు తిరుపతిలోని పద్మావతి మహిళా విశ్వవిద్యాలయంలో నిర్వహిస్తున్న సదస్సుకు హాజరైనట్లు తెలిపారు.

నిరుద్యోగ యువతకు ఉచిత నైపుణ్య శిక్షణ

ఖానాపూర్,జనవరి 19 : నిరుద్యోగ యువత ఉచిత నైపుణ్య శిక్షణను ఖానాపూర్,పెంబి,కడెం,దస్తురాబాద్ మండలాల నిరుద్యోగులు సద్వినియోగం చేసుకోవాలని సన్ స్కిల్స్ ట్రైనింగ్ సెంటర్ నిర్వాహకుడు రవి కుమార్ తెలిపారు. ఉచిత నైపుణ్య శిక్షణను రాష్ట్ర, కేంద్ర ప్రభుత్వం ద్వారా నిర్వహించనున్నట్లు పేర్కొన్నారు. డాటా ఎంట్రీ, పీజీడీసీఏ,సీఆర్ఎం డీమోస్టిక్ నాన్ వాయిస్,ఎలక్ట్రీషియన్,మగ్గం,జరీ వర్క్, బ్యూటీషియన్లు శిక్షణ ఇవ్వనున్నట్లు తెలిపారు. వయస్సు18-38 మధ్య ఉండాలని,ఆసక్తి గల వారు ఆధార్ కార్డు, 10వ తరగతి మోమో జీరాక్స్ లు,ఒక ఫొటోను తీసుకోని పట్టణంలోని ఎయిర్ టెల్ ఆఫీస్ పైన, మొదటి అంతస్తులో దరఖాస్తు చేసుకోవాలని సూచించారు. పూర్తి వివరాలకు 9490071681, 7013452108 నంబర్లను సంప్రదించాలని సూచించారు

పన్ను చెల్లించని దుకాణం సీజ్

నిర్మల్ అర్బన్, జనవరి 19 : నిర్మల్ మున్సిపాలిటీకి పన్ను చెల్లించకుండా కాలయాపన చేస్తున్న యజమాని దుకాణ సముదాయాలను అధికారులు సీజ్ చేశారు. పట్టణంలోని ఈద్‌గాం ప్రాంతంలోని పి.రాములు అనే యజమాని నాలుగు సంవత్సరాలుగా రూ.1,26, 000 చెల్లించాల్సి ఉండగా చెల్లించకుండా నిర్లక్ష్యం వహించడంతో శుక్రవారం మున్సిపల్ రెవెన్యూ అధికారి గంగారాం, రెవెన్యూ ఇన్స్‌పెక్టర్లు శ్రీనివాస్, షాకీర్ ఖాన్‌లు సీజ్ చేశారు. వీరి వెంట బిల్ కలెక్టర్లు, మున్సిపల్ సిబ్బంది ఉన్నారు.

నియోజకవర్గ అభివృద్ధికి కృషి : ఎమ్మెల్యే

న్యూలోలంలో గ్రామ పంచాయతీ భవనాన్ని ప్రారంభిస్తున్న ఎమ్మెల్యే ఏలేటి

దిలావర్‌పూర్ జనవరి 19: నిర్మల్ నియోజక వర్గ అభివృద్ధికి నిరంతరం పని చేస్తానని ఎమ్మెల్యే మహేశ్వర్‌రెడ్డి అన్నారు. శుక్రవారం మండలంలోని న్యూలోలంలో రూ. 20 లక్షలతో నిర్మించిన నూతన గ్రామ పంచాయతీ భవనాన్ని ఆయన ప్రారంభించారు. అనంతరం ఆయన మాట్లాడుతూ ప్రభుత్వం అమలు చేసే ప్రతి సంక్షేమ పథకాన్ని అర్హులందరికీ అందేలా కృషి చేస్తానన్నారు. నియోజకవర్గానికి అత్యధిక నిధులు తీసుకొచ్చి అభివృద్ధికి కృషి చేస్తానన్నారు. ఈ కార్యక్రమంలో స్థానిక సర్పంచ్ ఓడ్నం సవిత, ఎంపీపీ పాల్జే అనిల్, జడ్పీటీసీ తక్కల రమణారెడ్డి, సిర్గాపూర్ సర్పంచ్ గంగారెడ్డి, స్థానిక ఎంపీటీసీ రవిందర్‌రెడ్డి, తహసీల్దార్ సరిత, ఎంపీడీవో మోహన్, ఎంపీవో అజీజ్‌ఖాన్, ఆర్ఐ సంతోశ్ కుమార్, నాయకులు ఓడ్నం కృష్ణ, మంద మల్లేశ్, ఉపసర్పంచ్ నరేందర్, పాల్జే అనిల్, మాజీ సర్పంచ్ రామాగౌడ్, కన్న సాయన్న, స్వామిగౌడ్, మహిపాల్, ఉదయ్‌గౌడ్, సత్యం చంద్రకాంత్ గ్రామస్థులు నాయకులు ఉన్నారు.

నెట్ అర్హత పరీక్షల్లో నిర్మల్ వాసి ప్రతిభ

నిర్మల్ అర్బన్, జనవరి 19 : ఇటీవల నిర్వహించిన యూజీసీ నెట్, టీఎస్ సెట్ పరీక్షల్లో నిర్మల్ పట్టణానికి చెందిన కట్నం నవ్య ఉత్తీర్ణత సాధించారు.2023లో నిర్వహించిన టీఎస్ సెట్ చరిత్ర అర్హత పరీక్షల్లో 170/300, డిసెంబర్‌లో నిర్వహించిన యూజీసీ నెట్ చరిత్ర సబ్జెక్టులో 188/300 మార్కులతో అర్హత సాధించారు. వీరి స్వస్థలం లక్ష్మణ చాంద మండలం పార్‌పెల్లి గ్రామం కాగా గత కొన్ని సంవత్సరాల నుంచి నిర్మల్‌లోనే స్థిరపడ్డారు. తండ్రి కట్కం మురళి భైంసా ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చరిత్ర విభాగంలో అసిస్టెంట్ ప్రొఫెసర్‌గా విధులు నిర్వహిస్తున్నారు.తల్లి కట్కం సుమ ఉపాధ్యాయినిగా పని చేస్తున్నారు. రెండింటిలో అర్హత సాధించడంతో యూనివర్సిటీలలో అసిస్టెంట్ ప్రొఫెసర్ గాను, డిగ్రీ కళాశాలలో అధ్యాపకులుగా చేరుటకు అవకాశం లభించింది.

విద్యుత్ సమస్యను పరిష్కరించండి

కుంటాల, జనవరి, 19: మండలంలోని కల్లూరు సబ్‌స్టేషన్ ఆవరణలో టీఎస్ ఎన్‌పీడీసీఎల్ ఆధ్వర్యంలో విద్యుత్ వినియోగదారుల సమస్యల పరిష్కార వేదిక జరిగింది. పలువురు వినియోగదారులు తమ సమస్యలను అధికారులకు విన్నవించుకున్నారు. కుంటాలలోని గజ్జలమ్మ ఆలయ సమితి సభ్యులు ఆలయ ఆవరణలో ఉన్న ట్రాన్స్‌ఫార్మర్ ప్రమాదకరంగా ఉందని దానిని అక్కడి నుంచి తొలగించాలని కోరారు. విద్యుత్ సమస్యల మీద 6 దరఖాస్తులు వచ్చినట్టు ఏఈ శివ ప్రసాద్ తెలిపారు. ఈ సమస్యలను సాధ్యమైనంత త్వరలో పరిష్కరిస్తామన్నారు. ఈ కార్యక్రమంలో ఎస్ఈ చౌహాన్, భైంసా డీఈ శ్రీనివాస్ రెడ్డి, ఏడీఈ ఆదిత్య, సిబ్బంది పాల్గొన్నారు.

విద్యార్థులకు పౌష్టికాహారాన్ని అందించాలి

కుంటాల, జనవరి, 19 : విద్యార్థులకు ప్రతిరోజూ మెనూ ప్రకారం పౌష్టికాహారాన్ని అందించాలని తహసీల్దార్ ఎజాజ్ అహ్మద్ అన్నారు. శుక్రవారం ఆయన మండల కేంద్రంలోని ప్రభుత్వ ఆదర్శ పాఠశాలలో కల్పించిన వాటర్ ప్యూరిఫైయర్, టాయిలెట్లు తదితర వసతులను పరిశీలించారు. ఒక తరగతి గదిలోకి వెళ్లి అందుతున్న ఆహారాన్ని గురించి కొందరి విద్యార్థులను అడిగి తెలుసుకున్నారు. ఈ కార్యక్రమంలో ప్రత్యేక అధికారి మసాన్‌రావు, ఎంపీడీవో దేవేందర్‌రెడ్డి, ఎంఈవో ముత్యం, పాఠశాల ప్రిన్సిపాల్ శ్రీనివాస్ ప్రసాద్, ఉపాధ్యాయ సిబ్బంది తదితరులు ఉన్నారు.

ఘనంగా మహారాణా ప్రతాప్ వర్ధంతి

నిర్మల్ అర్బన్, జనవరి 19: జిల్లా కేంద్రంలో మహ